ఎల్ఎండీ నుంచి అల్గునూర్ వరకు చేపట్టిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు

దీక్షా దివస్ సభకు హాజరైన కార్యకర్తలు



ఎల్ఎండీలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న కేటీఆర్

దీక్షా దివస్.. సూపర్ సక్సెస్

- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం
- కేటీఆర్ స్పీచ్ హైలైట్
- ఆడిపాడిన రసమయి బాలకిషన్

కరీంనగర్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)/ తిమ్మాపూర్: అల్గునూర్‌లో నిర్వహించిన దీక్షా దివస్ సభ సక్సెస్ అయింది. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నవంబర్29, 2009 కేసీఆర్ ఆమరణ దీక్ష నాటి రోజుకు గుర్తుగా అల్గునూర్‌లో ఏర్పాటు చేసిన సభకు జిల్లా నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరాగా, సభలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు చేసిన ప్రసంగం కార్యకర్తలు, నాయకుల్లో నూతన చైతన్యానికి నాంది పలికింది. అంతకుముందు ఉదయం 11గంటలకు ఎల్ఎండీ గెస్ట్‌హౌస్‌కు వచ్చిన కేటీఆర్.. అక్కడి నుంచి ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ఉన్న అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు భారీ గజమాలతో సత్కరించారు. కార్యకర్తలు బైక్ ర్యాలీతో కాన్వాయ్‌గా అల్గునూర్ చౌరస్తాకు చేరుకున్నారు. ఆనాడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు వెళ్తుండగా అరెస్టయిన అల్గునూర్ చౌరస్తా వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తల నినాదాలతో అల్గునూర్ మార్మోగింది. 'జై కేసీఆర్.. జై జై కేసీఆర్' అంటూ కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. అనంతరం కేటీఆర్ సమీపంలోనే ఉన్న దీక్షా దివస్ సభకు వెళ్లారు.

రసమయి పాటకు వేదికపై చప్పట్లు కొడుతున్న కేటీఆర్, నాయకులు

రసమయి ఆటపాట..

దీక్షా దివస్ సభలో మాజీ ఎమ్మెల్యే రసమయి మైక్ అందుకుని తన ఆటపాటతో అదరగొట్టారు. ఉద్యమ కాలం నాటి రోజులను గుర్తు చేస్తూ ఉద్వేగ భరితంగా సభను మార్చారు. తిరిగి మళ్లీ పాటను అందుకుని సభికులతో ఆడిపాడించారు. 'బాపూ.. నువ్వే కావాలంటున్నరే' అనే పాటతో జోష్ నిండింది.

ఆకట్టుకున్న ఏవీ ప్రదర్శన

మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రూపొందించిన ఏవీ ప్రదర్శన కార్యకర్తలను ఆకట్టుకున్నది. 32 నిమిషాల నిడివిగల ఈ ఏవీని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసాంతం తిలకించారు. తెలంగాణ విముక్తి పోరాటం మొదలుకుని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాధించిన అభివృద్ధిని అందులో కండ్లకు కట్టినట్టు చూపించారు. తొమ్మిదేండ్లలో స్వర్ణయుగాన్ని తలపించిన కేసీఆర్ పాలనలో ప్రజలు ఏవిధంగా సుఖసంతోషాలతో ఉన్నారో, కాళేశ్వరం ప్రాజెక్టుతో బీడు భూములు ఏ విధంగా పచ్చని తోరణం కట్టుకున్నాయో..? రైతుల ఇండ్లలో ఏ విధంగా సిరులు నిండాయో..? చూపించారు. రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీతోపాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు వంటి పథకాలు, పల్లె, పట్టణ ప్రగతి, హరిత హారం, మిషన్ భగీరథతో ఇంటింటికి నీళ్లు, పల్లె, బస్తీ దవాఖానలు, జిల్లాకో మెడికల్ కళాశాల, గురుకుల పాఠశాలల ఏర్పాటు ఇలా ప్రతి విషయంలో దేశానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందనే విషయాన్ని వివరించారు. ఏవీని తిలకించిన తర్వాత భావోద్వేగానికి గురైన కేటీఆర్, గంగుల కమలాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

కేసీఆర్ ఏవీని తిలకిస్తూ గంగులను అభినందిస్తున్న కేటీఆర్

జోష్ నింపిన స్పీచ్..

కేటీఆర్ మాట్లాడినంత సేపు ప్రజలు సైలెంట్‌గా విన్నారు. రాష్ట్ర ఉద్యమం నుంచి అభివృద్ధి వరకు ఆయన చెప్పిన మాటలన్నీ ఆసక్తిగా ఆలకించారు. గెలుపోటములు పార్టీకి కొత్తేమీ కాదని, తెలంగాణ సాధించిన పార్టీగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఉంటుందని కార్యకర్తలకు హితవు పలికారు. మధ్య మధ్యలో కామెంట్స్ చేస్తూ కార్యకర్తల్లో జోష్ నింపారు. స్థానిక నాయకుల పేర్లను ప్రస్తావించగా వారిలో ఉత్సాహం నిండింది. అలాగే కేటీఆర్ మాట్లాడే సందర్భంలో 'సీఎం.. సీఎం' అంటూ కొద్ది సేపు కార్యకర్తలు నినాదాలు చేసినా కేటీఆర్ తన ప్రసంగం తాను చేస్తూ పోయారు. కేటీఆర్ కరీంనగర్ గురించి గొప్పగా చెప్పిన ప్రతిసారి కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు.

మానకొండూర్: దీక్షా దివస్ సభకు ద్విచక్ర వాహన ర్యాలీగా వెళ్తూ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, నాయకులు

ఎస్‌యూలో ఘనంగా దీక్షా దివస్

కమాన్‌చౌరస్తా, నవంబర్ 29: జిల్లా కేంద్రంలోని శాతవాహన విశ్వ విద్యాలయం గేట్ ఎదుట దీక్షా దివస్ ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు వెళ్లిన రోజును దీక్షా దివస్‌గా 2009 నుంచి బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగా జరుపుకొంటున్నామన్నారు. కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయ బీఆర్ఎస్వీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, నాయకులు బందారపు అజయ్ కుమార్ గౌడ్, బొంకూరి మోహన్, వడ్లకొండ పరశురామ్ గౌడ్, మొగిలి గణేశ్, ఎదుల్ల జితేందర్, సాయికృష్ణా యాదవ్, శనిగరపు సతీశ్, గుర్రం మహేందర్, సుమలత, శ్రీలత, రాధ తదితరులు పాల్గొన్నారు.



శాతవాహన యూనివర్సిటీ వద్ద సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్వీ నాయకులు

దీక్షా దివస్‌కు తరలిన పార్టీ శ్రేణులు

చొప్పదండి/హుజూరాబాద్ టౌన్/ సైదాపూర్/ మానకొండూర్/మానకొండూర్ రూరల్/శంకరపట్నం/ చిగురుమామిడి/ గంగాధర, నవంబర్ 29: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అల్గునూర్‌లో తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. హుజూరాబాద్ పట్టణం నుంచి తరలివెళ్లిన వారిలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, నాయకులు గందె శ్రీనివాస్, సంగెం ఐలయ్యతో పాటు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. సైదాపూర్ మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు భారీగా తరలివెళ్లగా, ఈ సందర్భంగా గ్రామాలు జై తెలంగాణ నినాదాలతో మార్మోగాయి. మానకొండూర్ మండల కేంద్రం నుంచి అల్గునూర్ చౌరస్తా వరకు చేపట్టిన ద్విచక్ర వాహన ర్యాలీని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్ ప్రారంభించారు. ఇక్కడ నాయకులు ఆడప శ్రీనివాస్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పురం అనిల్, గంజి శ్రీనివాస్, దండు రాములు, ఉండింటి శ్యాంసన్, పిండి సందీప్, బాలెంకి మల్లేశం, కొమ్ము రవి ఆయా గ్రామాల నాయకులు ఉన్నారు. మానకొండూర్ మండలం కొండపల్కల, ముంజంపల్లి, చెంజర్ల, శ్రీనివాస్‌నగర్, అన్నారం, వెల్ది, తదితర గ్రామాల నుంచి మాజీ సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు, మహిళా శ్రేణులు, నాయకులు దీక్షా దివస్ కార్యక్రమానికి తరలివెళ్లారు. శంకరపట్నం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వావిలాల రాజు, గాండ్ల తిరుపతయ్య, మడ్డి రవి, నాంపల్లి ఆదిత్య, నాంపెల్లి శంకరయ్య, బూర్ల మొగిలి, తదితరులు అల్లునూర్‌కు తరలివెళ్లారు. చిగురుమామిడి మండలం నుంచి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మామిడి అంజయ్య, అన్ని గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు, మండల నాయకులు వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. అంతకుముందు అన్ని గ్రామాలకు చెందిన నాయకులు చిన్న ముల్కనూరు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. చొప్పదండి మండలం, పట్టణం నుంచి దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, నాయకులు నలుమాచు రామకృష్ణ, మాచర్ల వినయ్ కుమార్, జహీర్, లక్ష్మణ్, అనిల్, నరేశ్, రావణ్ తరలివెళ్లారు. గంగాధర మండలం నుంచి గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మండల మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లగూర్‌కు తరలివెళ్లారు. వీణవంక నుంచి తరలివెళ్లిన వారిలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుకా తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ వనమాలాసాధవ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లతా శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయ చదరంగ పోటీలకు ఎంపిక

కొత్తపల్లి, నవంబర్ 29 : తమిళనాడు రాష్ట్రంలోని వెలెటెక్ యూనివర్సిటీలో డిసెంబర్ 4 నుంచి 7 వరకు జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల చదరంగ పోటీలకు స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి టి. క్రాంతికుమార్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాండెంట్ వీ ఆగంరావు, ప్రిన్సిపాల్, పీడీలు అభినందించారు.

జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు పొరమిత విద్యార్థి

కొత్తపల్లి, నవంబర్ 29 : ఈ నెల 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలో జరుగనున్న జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పొరమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి రణవీర్‌రాజ్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్, ఉపాధ్యాయులు అభినందించారు.

పొలంలో కంకర లారీ బోల్తా

గన్నేరువరం, నవంబర్ 29: గునుకుల కొండాపూర్ గ్రామ శివారులో శుక్రవారం కంకర లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. గుండ్లపల్లి నుంచి ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు డబుల్ రోడ్డు పనులు జరుగుతుండగా, ఈ క్రమంలో కంకర లోడుతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి రహదారి పక్కనున్న రైతు రాజిరెడ్డి పొలంలో పడిపోయింది. కాగా, గురువారం పొలంలో వడ్లు అలుకగా, దానిపై కంకర పడిపోవడంతో తనకు తీవ్ర నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశాడు.

క్రీడాకారిణికి అభినందన

సాత్వికను అభినందిస్తున్న కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి

గంగాధర, నవంబర్ 29: ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ హ్యాండ్ బాల్ ఎంపిక పోటీల్లో గంగాధర వివేకానంద పాఠశాల విద్యార్థిని జె.సాత్విక పాల్గొని ప్రతిభ చూపింది. ఈ నెల 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. కాగా, క్రీడాకారిణిని పాఠశాల కరస్పాండెంట్ పర్రెం లక్ష్మారెడ్డి, డైరెక్టర్ గుడి అనంతరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, నర్సింగరావు అభినందించారు.

ఆర్టీసీ వర్క్‌షాపులో వనభోజనాలు

తెలంగాణచౌక్, నవంబర్ 29: ఆర్టీసీ జోనల్ వర్క్‌షాపులో ఉద్యోగులకు శుక్రవారం కార్తిక వనభోజనాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వర్క్‌షాపు జోనల్ మేనేజర్ సుగుణాకర్, అకౌంట్ ఆఫీసర్ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ కూ ఉపాధి అవకాశం కల్పిస్తాం

చిగురుమామిడిలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, నవంబర్ 29: ప్రతి మహిళకు స్త్రీ శక్తి పేరుతో సెర్ప్ ద్వారా ఉపాధి అవకాశం కల్పిస్తామని, స్త్రీనిధి ద్వారా రుణాలు అందజేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నవాబుపేట్, చిగురుమామిడి, ముదిమాణిక్యం గ్రామాల్లో గ్రామపంచాయతీ నూతన భవనాలు, రజక, యాదవ సంఘం భవనాలు ప్రారంభించారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ నూతన భవనాన్ని ప్రారంభించి, ప్రీప్రైమరీ స్కూల్ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. చిగురుమామిడిలో నిర్వహించిన 'శుక్రవారం సభ'లో పాల్గొని మాట్లాడారు. మహిళలంతా ఐక్యంగా ఉండి సమాజంలో చైతన్యవంతం కావాలన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మూడు నెలల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో స్టీల్ ప్లేట్ల తయారీ ఏర్పాటుకు మహిళ సంఘాల ద్వారా యూనిట్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో కోతుల బెడద నివారణకు త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, 'శుక్రవారం సభ' విజయవంతంగా కొనసాగుతున్నదని, దీనిద్వారా మహిళల సమస్యలు అనేకం పరిష్కారమవుతున్నాయని తెలిపారు. అనంతరం బాల్ వివాహ ముక్త్ భారత్ పోస్టర్‌ను మంత్రి కలెక్టర్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఎంహెచ్‌వో వెంకటరమణ, డీఆర్‌వో శ్రీధర్, పంచాయతీ రాజ్ డీఈ మంజు భార్గవి, సీడీపీవో శ్రీమతి, మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల రావు, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో మధుసూదన్, ఏవో రాజుల నాయుడు, ఎంఈవో పావని, ఎంపీవో రాజశేఖర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ అభినందనీయం

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి, క్రిబ్ కో జిల్లా మేనేజర్ ప్రేమ్ తేజ నాయుడు

చొప్పదండి, నవంబర్ 29: పేద మహిళలు స్వయం ఉపాధి పొందేలా క్రిబ్‌కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయడం అభినందనీయమని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి కొనియాడారు. చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం క్రిబ్ కో జిల్లా మేనేజర్ ప్రేమ్ తేజ నాయుడుతో కలిసి ముగ్గురు పేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ముద్దం మహేశ్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కళ్లెం లక్ష్మీరెడ్డి, కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

1 నుంచి ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ తరగతులు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 29 : అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రథమ సంవత్సరం తరగతులు డిసెంబర్ 1నుంచి ప్రారంభమవుతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ, నిర్వాహకుడు డాక్టర్ వంగల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు కొనసాగుతాయని, విద్యార్థులంతా హాజరుకావాలని సూచించారు.

టీజీవో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా రామ్ మోహన్

వీణవంక (హుజూరాబాద్ టౌన్), నవంబర్29: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథపాలకుడు ఎన్. రామ్ మోహన్ గురువారం జిల్లా కేంద్రంలో ఎన్నికకాగా, శుక్రవారం ఆయనను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే. రాజిరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. తన ఎన్నికకు సహకరించిన టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు, టీజీవో జిల్లా అధ్యక్షుడు కాళీ చరణ్‌గౌడ్‌కు రామ్ మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి

హుజూరాబాద్ టౌన్, నవంబర్29: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియజేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం కోసం డిసెంబర్ 2, 3 తేదీల్లో హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా బైక్ ర్యాలీ, డిసెంబర్ 5న పట్టణంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేర్ టేకర్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

చిగురుమామిడి, నవంబర్ 29: మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహంలో కేర్ టేకర్ (అవుట్ సోర్సింగ్) పోస్ట్‌కు మండలానికి చెందిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మండల విద్యాధికారి వి.పావని ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, బీఈడీ లేదా డీఈడీ ఉత్తీర్ణతతో పాటు 25 నుంచి 45 ఏండ్లలోపు పాటు వయసుగల వారు అర్హులని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 5 సంవత్సరాల మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఆధార్ కార్డు జిరాక్స్, బయోడేటా ఫామ్, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ సెట్‌తో డిసెంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు మండల వనరుల కేంద్రం(ఎంఆర్‌సీ)లో సంప్రదించాలని కోరారు. ఎంపికైన వారికి నెలకు వేతనం రూ. 12,500 అందుతుందని తెలిపారు.

కుంట ఆక్రమణదారుపై చర్యలు తీసుకోవాలి

శంకరపట్నం, నవంబర్ 29: కొత్తగట్టు శివారులోని బుర్రుకుంటను ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కొత్తగట్టు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం తహసీల్దార్ భాస్కర్‌కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ, కొత్తగట్టు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆదీనంలో ఉన్న బుర్రుకుంట మత్తడిని అదే గ్రామానికి చెందిన రామగిరి మురళి అనే వ్యక్తి గురువారం రాత్రి ధ్వంసం చేసి నడుమ కట్ట పోసినట్లు ఆరోపించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు ఎడ్ల తిరుపతి, ఉపాధ్యక్షుడు పప్పు రాజు, కార్యదర్శి పిట్టల సమ్మయ్య, కార్యవర్గ సభ్యుడు ఎడ్ల సంపత్, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం పంపిణీ

యూనిఫాం ధరించిన చిన్నారులతో మండల ప్రత్యేకాధికారి అనిల్‌ప్రకాశ్

రామడుగు, నవంబర్ 29: వెదిర అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు మండల ప్రత్యేకాధికారి అనిల్‌ప్రకాశ్ చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ సుధారాణి, శశికిరణ్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, పీఎస్ హెచ్ఎం సరళ, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యరాణి, పద్మ, సునీత, శ్వేత, గౌతమి, విజయ, ఏఎన్ఎంలు, అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

విద్యానగర్, నవంబర్ 29 : గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారు కాసర్ల రాజిరెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా, శుక్రవారం ఆయన భార్య మంజులకు మంజూరైన రూ. లక్ష బీమా చెక్కును మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ గొట్టె అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా జిల్లాల అజయ్, S/o. సత్తయ్య, R/o. వెంకట్రావుపల్లి, రామడుగు మం||, కరీంనగర్ జిల్లా గారు కేసిరెడ్డి రాజేందర్‌రెడ్డి, S/o. మదుసుదన్‌రెడ్డి, R/o. విద్యానగర్, కరీంనగర్ గారి నుండి కరీంనగర్‌లోని కట్టరాంపూర్‌లో సర్వే నెం. 940 & 942 లలోని ప్లాటు నెం 23 యొక్క పార్ట్ విస్తీర్ణం 66.66 చ.గ.లను ఖరీదు చేయుటకు ఒప్పందం చేసుకొని లోను నిమిత్తం "PIRAMAL CAPITAL & HOUSING FINANCE" LTD (PCHFL) కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ కేసిరెడ్డి రాజేందర్ రెడ్డి గారు ఇట్టి ప్లాటును చీకోటి అన్నపూర్ణ, W/o. ఎల్లయ్య, R/o. రాఘవేంద్రనగర్, కరీంనగర్ గారి నుండి రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం GPA డీడ్ నెం. 10204/2016 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క లింక్ డాక్యుమెంటు ఒరిజినల్ రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం GPA డీడ్ నెం. 6632/2013 గలదీ పోయినదని కేసిరెడ్డి రాజేందర్ రెడ్డి గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటుపై లేదా పై ప్రాపర్టీపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నయెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది అడ్రస్‌లో తెలుపగలరు. లేనిచో ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో పిరమల్ కేప్టల్ & హౌజింగ్ ఫైనాన్స్ లి||, కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రాసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ఫ్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. **సెల్: 9666077777, 9141499999.**

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్, # 5-2-183/184, మోతి స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్-500003.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాస్పేస్, NP